సర్టిఫికెట్లు ప్రదానం



శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్‌ అందిస్తున్న కంపెనీ మేనేజర్‌

గచ్చిబౌలి: కార్పొరేట్‌ సామాజిక బాధ్యతలో భాగంగా గచ్చిబౌలిలోని డీఎల్‌ఎఫ్‌ భవనంలో సైబేజ్‌ సాఫ్ట్‌వేర్‌ కంపెనీ సైబేజ్‌ ఖుష్బూ కార్యక్రమం ద్వారా శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఎస్‌వీఆర్‌ అనంత ఆదిత్య ఫౌండేషన్‌ సహకారంతో పదవ తరగతి, ఇంటర్‌, డిగ్రీ చదివి ఖాళీగా ఉంటున్న యువతీ, యువకులకు రెండు నెలల ఉచిత కంప్యూటర్‌ కోర్సుని అందించారు. ఎంఎస్‌ ఆఫీస్‌, టూల్స్‌ వర్డ్‌, ఎక్సెల్‌, పవర్‌ పాయింట్‌, ఇంటర్నెట్‌ కాన్సెప్ట్‌, ఈమేయిల్‌ రైటింగ్‌, టైపింగ్‌, బేసిక్‌ ఇంగ్లీష్‌, కమ్యూనికేషన్‌ స్కిల్స్‌ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సైబేజ్‌ కంపెనీ డెలివరీ మేనేజర్‌ రవిశర్మ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలో నైపుణ్యాలు లేకుండా ఉద్యోగాలు దొరకడం కష్టంగా మారిందన్నారు. 250 మందికి శిక్షణ ఇచ్చామని తెలిపారు. కార్యక్రమంలో కంపెనీ సీఎస్‌ఆర్‌ ఎగ్జిక్యూటివ్‌ ధనంజయ్‌, ఎస్‌వీఆర్‌ అనంత ఆదిత్య ఫౌండేషన్‌ ప్రతినిధులు విజయలక్ష్మీ, సమీనా, షోయబ్‌, సోనియా హెచ్‌ఆర్‌లు పాల్గొన్నారు.

యశోద ఆస్పత్రిలో గైనిక్‌ రోబోకాన్‌ -2025



వర్క్‌షాపును ప్రారంభిస్తున్న డాక్టర్లు

మాదాపూర్‌: రోబోటిక్‌ సర్జరీ విప్లవాత్మక మార్పును తీసుకువచ్చిందని యశోద హాస్పిటల్స్‌ మెడికల్‌ డైరెక్టర్‌ డాక్టర్‌ ఎ.లింగయ్య తెలిపారు. మాదాపూర్‌లోని హైటెక్‌సిటీ యశోద హాస్పిటల్‌లో ఆదివారం అత్యాధునిక రోబోటిక్‌ సర్జరీలపై గైనిక్‌ రోబోకాన్‌- 2025 జాతీయ కాన్ఫరెన్స్‌, లైవ్‌ వర్క్‌షాపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 500 మందికి పైగా గైనకాలజిస్టులు, సర్జన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్‌ లింగయ్య మాట్లాడుతూ ఇప్పటికి భారత దేశంలో కొన్ని వైద్య కేంద్రాలలో మాత్రమే రోబోటిక్‌ సర్జరీలు అందుబాటులో ఉన్నాయన్నారు. సీనియర్‌ గైనకాలజిస్ట్‌ డాక్టర్‌ అనిత కున్నయ్య మాట్లాడుతూ శస్త్రచికిత్స సమయంలో చేతుల వణుకు వంటి అనాలోచిత కదలికలను తొలగించడానికి రోబోటిక్‌ సర్జరీలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్‌ శాంతకుమారి, డాక్టర్‌ జయంతిరెడ్డి, డాక్టర్‌ మహేంద్ర బండారిలతో పాటు దేశం నలుమూలల నుంచి 500 మందికి పైగా డాక్టర్లు, సర్జన్లు పాల్గొన్నారు.

విద్యుదాఘాతం.. కూలీ మృతి

గచ్చిబౌలి: ఫ్యాబ్రికేషన్‌ పనులు చేస్తుండగా విద్యుత్‌ లైన్‌కు అల్యూమినియం పైపు తగలడంతో ఓ కూలీ మృతి చెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. ఏఎస్‌ఐ నాగేశ్వర్‌రెడ్డి తెలిపిన ప్రకారం.. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఎండి.గౌస్‌(24) రెండు నెలల క్రితం బతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చాడు. హఫీజ్‌పేట్‌లో నివాసం ఉంటూ కొండాపూర్‌లోని మారుతినగర్‌లో కొత్త ఇంట్లో గ్లాస్‌ అమరుస్తుండగా శనివారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో అల్యూమినియం పైపు విద్యుత్‌ తీగలకు తగిలింది. దీంతో షాక్‌ తగిలి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రాత్రి 10 గంటలకు మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

గచ్చిబౌలి: రాంగ్‌రూట్‌లో వచ్చిన బైక్‌ ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలై ఓ యువకుడు మృత్యువాత పడ్డ ఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ మహేష్‌గౌడ్‌ తెలిపిన ప్రకారం బీరంగూడ బీఎస్‌ఆర్‌ కాలనీలో నివాసం ఉండె ఎస్‌.నరేష్‌(25) తన స్నేహితుడు మోషేతో కలిసి ఆదివారం రాత్రి 1 గంటకు బుల్లెట్‌పై వెళుతుండగా కొండాపూర్‌ కిమ్స్‌ ఆస్పత్రి సమీపంలోని యూ టర్న్‌ వద్ద జెప్టో డెలివరీ బాయ్‌ ఎలక్ట్రిక్‌ బైక్‌తో రాంగ్‌ రూట్‌లో వచ్చి బుల్లెట్‌ను ఢీ కొన్నాడు. దీంతో బుల్లెట్‌ నడుపుతున్న నరేష్‌ తీవ్ర గాయాలపాలై అక్కడిక్కడే మృతి చెందాడు. వెనకాల ఉన్న మోషేకు స్వల్ప గాయాలయ్యాయి. జెప్టో ఫుడ్‌ డెలివరీ బాయ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మన్‌కీ బాత్‌..

ఆల్విన్‌కాలనీ: బీజేపీ వివేకానందనగర్‌ డివిజన్‌ అధ్యక్షులు ఎస్‌.వంశీరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రామారావు నగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ మన్‌ కీ బాత్‌ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు వీక్షించారు. కార్యక్రమంలో బూత్‌ అధ్యక్షులు జె శ్రీనివాస్‌, నరసింహ, బంటి, డివిజన్‌ ప్రధాన కార్యదర్శి వేణు, మహిళా మోర్చా డివిజన్‌ మాజీ అధ్యక్షురాలు లలితారెడ్డి, నాయకులు భాస్కర్‌ గౌడ్‌, మనోజ్‌ పాల్గొన్నారు.

హై ఫీవర్‌...

కొండాపూర్‌ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి క్యూకడుతున్న జ్వరపీడితులు



కొండాపూర్‌ జిల్లా ఆస్పత్రిలో ఓపీ క్యూ



కొండాపూర్‌ ఆస్పత్రికి పిల్లలను తీసుకొచ్చిన దృశ్యం

- రోజూ ఓపీకి 700 మంది రోగులు
- నగటున రోజుకు 45 ఫీవర్‌ కేసులు నమోదు
- జ్వరం, ఫ్లూ కేసులు ఎక్కువ



గచ్చిబౌలి: జ్వర పీడితులు ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. వైరల్‌ ఫీవర్స్‌ ప్రబలడంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. కొండాపూర్‌ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి రోగుల తాకిడి పెరిగింది. నిత్యం ఓపీకి వందలాది మంది వస్తున్నారు. రోజుకు సగటున 700 మంది రోగులు డాక్టర్లకు చూపించుకుంటున్నారు. గత మూడు నెలలుగా రోజుకు దాదాపు 50 ఫీవర్‌ కేసులు నమోదవుతున్నాయి. వర్షాకాలం కావడం, సీజనల్‌ వ్యాధులతో పాటు విష జ్వరాలు పెరిగాయని డాక్టర్లు చెబుతున్నారు. నిరోధక శక్తి తగ్గడంతో జ్వరం బారిన పడుతున్నట్లు రక్తపు నమూనాల్లో స్పష్టం అవుతోంది. జ్వరంతో పాటు జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పులు ఉన్నాయని పేషెంట్లు చెబుతున్నారు. జూన్‌ నెలలో ఒక్క ఓపీలోనే 19,852 మంది రోజుకు సగటున 661 మంది రోగులు, జూలైలో 21,095 మంది సగటున రోజుకు 703 మంది, ఆగస్టు నెలలో 21 వేలకు పైగా రోజుకు సగటున 700 మంది రోగులు చికిత్స తీసుకున్నారు. ఓపీలో రోజుకు 35 మంది జ్వరం బారిన పడ్డ పేషెంట్లు ఉండగా, మరో 15 మందిని ఇన్‌ పేషెంట్లుగా చేర్చుకున్నారు. అంటే దాదాపు నిత్యం 50 ఫీవర్‌ కేసులు నమోదవుతున్నాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మియాపూర్‌, చందానగర్‌, హఫీజ్‌పేట్‌, లింగంపల్లి, పటాన్‌చెరు, రాయదుర్గం, కూకట్‌పల్లి బస్తీల నుంచి ఎక్కువగా రోగులు వస్తున్నారు.

తగ్గని ఫ్లూ...

జ్వరం బారిన పడిన వారు ఎక్కువగా ఫ్లూతో బాధపడుతున్నారు. రోజులు గడుస్తున్నా జలుబు, దగ్గు పీడిస్తున్నాయి. రక్తపు నమూనాలలోను ఫ్లూ నెగిటివ్‌ వస్తుందని, అయితే ఎలాంటి ఫ్లూ అనేది స్పష్టత ఉండటం లేదని డాక్టర్లు పేర్కొంటున్నారు. రోగ నిరోధక శక్తి తగ్గడం వల్ల వైరల్‌ ఫీవర్‌ బారిన పడుతున్నారని వెల్లడించారు.

రోగ నిరోధక శక్తి పెంచుకోవాలి



రోగ నిరోధక శక్తి తగ్గిన వారు జ్వరం బారిన పడుతున్నారు. వర్షాకాలంలో వాతావరణ మార్పుల కారణంగా అంటువ్యాధులు, వైరల్‌ ఫీవర్లు ఎక్కువగా వస్తాయి. జ్వర తీవ్రతను బట్టి రోజుకు 30 మందికి ఓపీలో మెడిసన్‌ ఇచ్చి పంపిస్తున్నాం. జ్వరం తీవ్రంగా ఉంటే ఇన్‌ పేషెంట్‌గా చేర్చుకొని చికిత్స అందిస్తున్నాం. పారాసెటమాల్‌ మాత్ర వేసుకున్నా రెండు రోజుల పాటు జ్వరం తగ్గకుంటే తప్పనిసరిగా ఆస్పత్రికి వెళ్లాలి. డెంగీ, మలేరియా, టైఫాయిడ్‌ టెస్టులు చేయించుకోవాలి. కొండాపూర్‌ ఆస్పత్రిలో ఫీవర్‌ ప్రొఫైల్‌కు సంబంధించిన అన్ని రకాల పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయి. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆకు కూరలు, పాలు, పండ్లు, ఉడికించిన గుడ్లు తీసుకోవాలి.

–డాక్టర్‌ అనురాగినిరెడ్డి, సూపరింటెండెంట్‌, జిల్లా ఆస్పత్రి, కొండాపూర్‌





రక్త నమూనాలు ఇచ్చేందుకు వేచి ఉన్న రోగులు

మనోహరం.. నృత్యాభినయం





మాదాపూర్‌: కళాకారులు నయన మనోహర ప్రదర్శనలతో సందర్శకులను అలరించారు. మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహించే వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో ఆదివారం కర్ణాటక రాష్ట్రం విహేసినా భరతనాట్య కళాకారులు విదూషి కీర్తన, అనురాధ హెగ్డెలు పుష్పాంజలి, గణేశ స్తుతి, శివస్తుతి, తోడయా, మంగళం భజన్‌ తదితర అంశాలను ప్రదర్శించారు. ఒడిస్సీ ప్రదర్శనలో సస్మితా మిశ్ర శిష్యబృందం శుక్లాంబరధరం, నాగేంద్ర హార, బసంత్‌ పల్లవి శ్రీహరి స్తోత్రం, జయ్‌కాళ్‌ మహాకాళ్‌ అంశాలను దివ్యశ్రీ, ఆర్వీ, ధన్వి, సౌమ్య, ఆద్య, జ్యోతిక ప్రదర్శించారు.

అక్రమ అరెస్టులు నిరంకుశ పాలనకు నిదర్శనం



నిరసన తెలుపుతున్న నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్‌ యాదవ్‌

మియాపూర్‌ : ఆడవారిని అవమానించేలా వ్యాఖ్యలు చేయడం మంచి సంస్కృతి కాదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్‌ యాదవ్‌ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్‌ బొల్లారం చౌరస్తాలో పార్టీ శేరిలింగంపల్లి ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ రాహుల్‌ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులతో కలిసి ఆయన రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. పోలీసులు నచ్చజెప్పినా వినకపోవడంతో నాయకులు రవికుమార్‌ యాదవ్‌, బుచ్చిరెడ్డి, నాగులుగౌడ్‌, కృష్ణంరాజు, దుర్గా ప్రసాద్‌, మాణిక్‌ రావు తదితరులను పోలీసులు అరెస్ట్‌ చేసి నార్సింగ్‌ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే పోలీసులతో అరెస్టు చేయించడం కాంగ్రెస్‌ పార్టీ నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో శాంతిభూషణ్‌రెడ్డి, ప్రసాద్‌, రాజు శెట్టి, రామ్‌రెడ్డి, శ్రీనివాస్‌, శివరాం, విష్ణువర్ధన్‌రెడ్డి, సందీప్‌గౌడ్‌, ఆంజనేయులు యాదవ్‌, శ్రీనివాస్‌, రాము, చాంద్‌, సురేష్‌, అభిషేక్‌, ప్రభాకర్‌, శివ, జ్యోతి తదితరులున్నారు.

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం

ఆల్విన్‌కాలనీ: బిహార్‌లో కాంగ్రెస్‌ నేత రాహుల్‌ గాంధీ, ప్రధాని మోదీ తల్లిని అసభ్య పదజాలంతో దూషించడాన్ని ఖండిస్తూ బీజేపీ నాయకులుఆదివారం రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను వివేకానందనగర్‌లో దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి కొరదాల నరేష్‌ మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో డివిజన్‌ అధ్యక్షులు డాక్టర్‌ ఎస్‌. వంశీరెడ్డి, అర్బన్‌ జిల్లా కార్యదర్శి కళ్యాణి దుర్గా ప్రసాద్‌, పార్టీ సీనియర్‌ నాయకులు సుదర్శన్‌రావు, భాస్కర్‌గౌడ్‌, గోపాలరావు, మనోజ్‌కుమార్‌, డివిజన్‌ ప్రధాన కార్యదర్శులు రేపన్‌ రాజు, వేణు, నాగేందర్‌ రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, లలితారెడ్డి, మమత, రవీందర్‌ తదితరులు పాల్గొన్నారు.

రుద్రేశ్వరుడిగా గణనాథుడు



పటాన్‌చెరు టౌన్‌: పటాన్‌చెరు మండల పరిధిలోని రుద్రారం గణేష్‌ గడ్డ ఆలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి వారిని రుద్రేశ్వర వర్ణంలో అలంకరించి, భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

వివేకానందనగర్‌ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా చంద్రారెడ్డి

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్‌ సంక్షేమ సంఘం ఎన్నికలు సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా కె.చంద్రారెడ్డి ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం ఉపాధ్యక్షులుగా ఎం. సత్యనారాయణ, కార్యదర్శిగా ఎస్‌.వి. సూర్యప్రకాష్‌రావు, కోశాధికారిగా వై. వెంకటేశ్వర‌రెడ్డి, డైరెక్టర్లుగా రవికుమార్‌, కెఎస్‌ఎన్‌రావు, కమలాకర్‌ రెడ్డి, రాజేష్‌, శంకర్‌రావు, నారాయణ పటేల్‌లు ఎన్నికయ్యారు.

లడ్డూ వేలం.. నిమజ్జనాల సందడి



మియాపూర్‌ ఎస్‌ఎస్‌కే ప్లాటినాలో రూ.1.52 లక్షలు పలికిన లడ్డూ



టీమ్‌ అబోడ్‌ అసోసియేషన్‌ లడ్డూను రూ.2.66 లక్షలకు పాడిన సాయిబాబా

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో ఆదివారం గణేష్‌ నిమజ్జనాలు మొదలయ్యాయి. కోనేర్ల వద్ద అధికారులు, ఉద్యోగులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. చందానగర్‌ సర్కిల్‌లోని గంగారం పెద్ద చెరువు, కాయిదమ్మకుంట, రేగులకుంట, గురునాథం చెరువు, చందానగర్‌ పీజేఆర్‌ స్టేడియంలోనూ.. అలాగే బేబీపాండ్‌లలో చిన్న విగ్రహాలను నిమజ్జనం చేస్తున్నారు.







ఎఫ్‌డీడీఐలో కొనసాగుతున్న క్రీడోత్సవాలు



రాయదుర్గం: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయదుర్గంలోని ఎఫ్‌డీడీఐ–హైదరాబాద్‌ క్యాంపస్‌లో క్రీడోత్సవాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. ఈ క్రీడోత్సవాలలో ఎఫ్‌డీడీఐ విద్యార్థులు, ఫ్యాకల్టీ, వారి పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. 50 మీటర్ల పరుగు పందెం, స్పూన్‌ రేస్‌, టగ్‌ ఆఫ్‌ వార్‌ పోటీలను ఆదివారం నిర్వహించారు. 3వ తేదీ విజేతలకు ఈడీ బహుమతులను ప్రదానం చేస్తారు. ఈ క్రీడలను ఎఫ్‌డీడీఐ క్రీడలు, సోషల్‌ మీడియా కోఆర్డినేటర్‌ శ్రీనివాసన్‌, డాక్టర్‌ చిత్రేష్‌ శ్రీవాత్సవ, నరేష్‌కుమార్‌, డాక్టర్‌ వికాస్‌, అమిత్‌ పర్యవేక్షించారు.

పూజలు.. అన్నదానాలు

5వ రోజు వినాయక మంటపాల వద్ద సందడి

జైగణేష్‌ మహరాజ్‌కీ జై .. గణపతి బప్పా మోరియా .. నినాదాలతో గణేష్‌ మండపాలు ఏర్పాటు చేసిన ప్రాంతాలు మారుమోగుతున్నాయి. 5వ రోజు ఆదివారం శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలోని కాలనీలు, బస్తీలలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల్లో హోమాలు, అభిషేకాలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. ఆదివారం కావడంతో పలు గణేష్‌ మండపాల వద్ద అన్నప్రసాద వితరణలు కోలాహలంగా సాగాయి

–శేరిలింగంపల్లి జోన్‌ బృందం



శేరిలింగంపల్లిలో గణేషుడి పూజల్లో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్‌ శ్రీకాంత్‌, నిర్వాహకులు



శేరిలింగంపల్లిలో.. బీజేపీ నాయకుడు రవికుమార్‌యాదవ్‌ తదితరులు



గచ్చిబౌలి డివిజన్‌లో.. కార్పొరేటర్‌ గంగాధర్‌రెడ్డి, నిర్వాహకులు



గోపన్‌పల్లిలోని హానర్‌ వివాంటీస్‌ కమ్యూనిటీలో పూజల్లో పాల్గొన్న మహిళలు



కొండాపూర్‌ డివిజన్‌లో.. షేక్‌ హమీద్‌పటేల్‌ను సత్కరించిన నిర్వాహకులు



చందానగర్‌ గౌతమీనగర్‌ మున్సిపల్‌ పార్కులో గణనాథుడి వద్ద సరస్వతీ పూజ



గోపినగర్‌లో.. కార్పొరేటర్‌ రాగం నాగేందర్‌యాదవ్‌, నిర్వాహకులు



రాయదుర్గంలోని బాబూజగ్జీవన్‌రామ్‌ వెల్ఫేర్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో ..



కొండాపూర్‌ శ్రీనివాస కాలనీలో..